
ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 18-09-2026 పేజీలు : 16




## టీబీ బాధితులకు 'పోషణ' భరోసా

- మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా పంపిణీ ప్రారంభం

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17 : టీబీ బాధితులకు అండగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. సీఎస్ఆర్ నిధులతో సంగారెడ్డి జిల్లాలో 300 మంది టీబీ బాధితులకు ఆరు నెలల పాటు ఉచిత పోషకాహార కిట్లు అందించే కార్యక్రమాన్ని మధ్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. అయితే 1,527 టీబీ కేసులు ఆగస్టు 31 నాటికి జిల్లాలో నమోదయ్యాయి ఇందులో 300 మంది బాధితుల గుర్తించగ వారికి ఆరు నెలల పాటు పోషకాహార కిట్లు అందజేస్తున్నారు. కాగా 700 మందికి రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా సేవలు పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. టీబీ రహిత సమాజమే లక్ష్యంగా కార్పొరేట్, సేవా సంస్థల భాగస్వామ్యంపై మంత్రి ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, యూనియన్ బ్యాంక్ స్టేట్ మేనేజర్ వి. రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17: జిల్లాలో నీటిపారుదల పనులు, వ్యవసాయ రంగానికి నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌ల భద్రత, తనిఖీ నివేదికలు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ నివేదికలపై సమీక్షించారు. సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు



2 పేజీలో...

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

- అయోధ్యనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ నేత భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్‌లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం పోరాడిన యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, అంజయ్య, వీరేశం, సతీష్ చక్రవర్తి, ఎశ్వంత్, నవీన్ రెడ్డి, పాపయ్య దొర, శ్రవణ్ బోస్, క్రాంతి, శ్రవణ్, రాజు, మహేష్, మూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతితోనే పర్యావరణ రక్షణ



10 పేజీలో...

- జిల్లా ఎస్పీ జానకి పిలుపు
- శాంతినగర్ లో 30 ఏళ్ల సంప్రదాయం
- ఆడపడుచుల చేతుల మీదుగా వినూత్న నిమజ్జనం

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర , సెప్టెంబర్ 17: మహబూబ్ నగర్ పట్టణంలో భక్తి, పర్యావరణ స్పృహ రెండూ కలగలిపిన అపూర్వ దృశ్యం ఆవిష్కృతమైంది. మర్లు శాంతినగర్ కాలనీలోని శ్రీ లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ అన్నప్రసాదాన్ని లాంఛనంగా ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.

30 ఏళ్ల చరిత్ర కలిగిన శాంతినగర్ గణనాథుడు...

పట్టణంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన వీరాంజనేయ స్వామి దేవాలయం ఉన్న శాంతినగర్ కాలనీలో గత 30 సంవత్సరాలుగా లక్ష్మీగణపతిని ప్రతిష్టిస్తూ వస్తున్నారు. ఒక తరం నుండి మరో తరానికి ఈ సంప్రదాయం కొనసాగుతుండడం విశేషం.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల ముఠా అరెస్ట్

- 10 ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్ చోరీ.. 39 కిలోల వైర్ స్వాధీనం

మల్యాల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): :జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి వాటిలోని కాపర్ వైర్లను దొంగిలిస్తున్న ముఠాను మల్యాల పోలీసులు పట్టుకున్నారు.

13 పేజీలో...



# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఏబీవీపీ



ముధోల్ : సెప్టెంబర్ 17 : విజన్ ఆంధ్ర : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముధోల్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నిర్మల్ జిల్లా కన్వీనర్ మూడపెల్లి దినేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన, గర్వించదగ్గ రోజని అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని, రజాకార్ల అరాచకాల మధ్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి మాతృభూమి విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అనేక మంది వీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో సైనిక చర్యతో 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ఈ చారిత్రక పోరాటాన్ని, అమరవీరుల త్యాగాలను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ పతాకం కోట్లాది మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగాలకు నిదర్శనమని పేర్కొన్నారు. యువత దేశ సేవ, సమాజ హితం కోసం ముందుండాలని, విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ ఏబీవీపీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దేశ సేవ, సమాజ హితం కోసం కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సతీష్, రాజు, వెంకటేష్, సాయినాథ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



బోథ్. సెప్టెంబర్ 17.(విజన్ ఆంధ్ర) : ఆదివాసి, గిరిజనులకు గతంలో ఉన్న ఆరు శాతం రిజర్వేషన్లను 10 శాతానికి పెంచి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా గురువారం బోథ్ పట్టణంలో కేసీఆర్ చిత్రపటానికి ఆదివాసి, గిరిజనులు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆదివాసులను ఎవరు పట్టించుకునే వారు కారని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గిరిజనుల అభివృద్ధికి బాటలు వేశారని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని తమను అన్ని విధాలుగా కేసీఆర్ ప్రభుత్వం ఆదుకుందని, తాండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. తామంతా కేసీఆర్ వెంటే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ఆదివాసి పటేల్ జానకిరామ్, విడిసి చైర్మన్ పోతన్న, మాజీ ఆత్మ చైర్మన్ సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, మొహమ్మద్ రఫీ, ఇస్తే కార్, మాజీ వార్డు సభ్యులు రవి మాజీ వార్డ్ సభ్యులు మచ్చేందర్, సోలాంకి సత్యనారాయణ, మహిళలు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జనం లో విద్యార్థులు మృతి ఎంతో బాధాకరం

## - రత్నపురి పాలిటెక్నికల్ కళాశాల అడ్మిన్ ఆఫీసర్ ఆందోల్ రఘు

హత్నూర :వినాయక నిమజ్జనం ఘటనలో శిరీష ట్రస్ట్ కు చెందిన ఆరుగురు విద్యార్థులు నీటిలో మునిగి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది మృతి చెందిన వారిలో ఐదుగురు రత్నపురి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ఆఫ్ పాలిటెక్నికల్ విద్యార్థులు కావడం కళాశాల యజమాన్యం అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులను తీవ్ర దిగ్భ్రాంతి గురు చేసింది అని రత్నపురి ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ అడ్మిషన్ ఆఫీసర్ ఆందోల్ రఘు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయసులోనే తమ ప్రాణాలను కోల్పోయిన విద్యార్థులకు మృతి పట్ల రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ఆఫ్ పాలిటెక్నికల్ యాజమాన్యం ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థుల తరఫున పగాడ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు ఈ దుర్ఘటనలో మృతి చెందిన విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని అపారమైన విషాదాన్ని తట్టుకొని మనోధర్నాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నారు ఈ విషాద సమయంలో వారికుటుంబ సభ్యులకు రత్నపురి పాలిటెక్నికల్ కళాశాల యజమాన్యం అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ అండగా ఉంటామని వారు తెలియజేశారు రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ఆఫ్ పాలిటెక్నికల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆందోల్ రఘు సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధర్నాన్ని కల్పించాలని ఆయన తెలిపారు

# పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పంటలు సాగు చేసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తాగునీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో సమర్పించాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు డ్యామ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు. నీటిపారుదల పనులకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి జిల్లాలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాగునీరు, తాగునీరు, నీటి నిల్వలు, చేపట్టిన పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై శాఖల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. అందోల్ నియోజకవర్గంలో పోస్ట్‌మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు అవసరమైన అదనపు సౌకర్యాలు, వసతిగృహాల పరిస్థితులను పరిశీలించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విద్యావతి, జైభీమ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించాలి

## -- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17: పాఠశాలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న పీఎం శ్రీ నిధులను సక్రమంగా, పారదర్శకంగా వినియోగించి, నిర్దేశించిన ఇంటర్వెన్షన్స్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ మధుసూదన్ నాయక్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పీఎం శ్రీ కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి వివిధ రూపాల్లో నిధులు అందుతున్నాయని, వాటిని నిబంధనల ప్రకారం సద్వినియోగం చేసి పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత



కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాఠశాలల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రశస్త (ౘ=ూూూ)కు సంబంధించిన వీడియోలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ వీక్షించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే స్వచ్ఛ విద్యాలయ రేటింగ్స్ వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఆధార్ సీడింగ్ పూర్తి చేయడంతో పాటు ౘూూూ= ×ణలను జనరేట్ చేయాలని అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఏక్ పేడ్ మాకే నాం కార్యక్రమంలో ప్రతి పాఠశాల రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దశముక్తి విద్యాలయ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి పాఠశాలను ణతీబస్త్ర-ఖీతీవవ ఝుఎజూబంగా ప్రకటించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రయోజనం, ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు

# మహబూబ్‌నగర్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- మహబూబ్‌నగర్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు
- ప్రజా పాలన, పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 15 : విజన్ ఆంధ్ర : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి, నగర మేయర్ జి.మమత, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వి.మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సందేశం ఇచ్చారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా పాలనలో పారదర్శకత, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 3.81 కోట్ల మంది మహిళలు ఈ వథకాన్ని వినియోగించుకోగా, వారికి రూ.185.60 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు.

అర్హులైన వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, జిల్లాలో 1,27,056 మంది వినియోగదారులకు 4.13 లక్షల గ్యాస్ సిలిండర్లు అందించగా, ప్రభుత్వం రూ.11.35 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు.

గృహజ్యోతి -- ఉచిత విద్యుత్

గృహజ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,37,046 జీరో బిల్లులు జారీ కాగా, ప్రభుత్వం రూ.107.77 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు.

ఆరోగ్యశ్రీ

ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50,314 మంది లబ్ధిదారులు శస్త్రచికిత్సల ద్వారా ప్రయోజనం పొందగా, ఇందుకోసం ప్రభుత్వం రూ.145.79 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,232 ఇళ్లకు రూ.511.60 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా, 9,208 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

వాటిలో 1,202 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో, 660 ఇళ్లు గోడ స్థాయిలో, 2,930 ఇళ్లు స్లాబ్ స్థాయిలో, 3,302 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. పూర్తయిన ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం రూ.240.97 కోట్లు విడుదల చేసిందన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు సభికులను అలరించాయి.

## వరసిద్ధి కర్ర వినాయక దర్శనానికి జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

### బోసి గ్రామంలో ఘనంగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాలు

తానూర్, సెప్టెంబర్ 17 : విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి గ్రామంలో గత 63 ఏళ్లుగా ప్రత్యేక సంప్రదాయంతో కొనసాగుతున్న శ్రీ వరసిద్ధి కర్ర వినాయక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ పసుల గంగాసాగర నాగనాథ్, గణేష్ మండలి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉత్తం బాలేరావ్ మహారాజ్ తదితరులు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి స్వామివారి దర్శనానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి ప్రత్యేకతను కలెక్టర్‌కు వివరించి, ఉత్సవాలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలతో పాటు తానూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బోసి గ్రామానికి తరలివచ్చి శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకుంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ మండలి సభ్యులు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, గణేష్ మండలి సభ్యులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పద్మానగర్ ఫేస్-2లో భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శ్రీనివాస్

-- ఉత్సవాలతో కాలనీల్లో ఐక్యత, సోదరభావం పెంపొందాలి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పద్మానగర్ ఫేజ్--2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మూడో రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ స్థానిక డివిజన్ , పద్మానగర్ ఫేస్--2 అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందించే ఆధ్యాత్మిక కార్యక్రమాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ కాలనీల్లో సోదరభావాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కోరారు. ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సతిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్‌చారి, వెంకటేష్, సంజీవయ్యనగర్ అధ్యక్షుడు యాదగిరి, జూలూరి విజయ్, రామకృష్ణానగర్ అధ్యక్షుడు రమేష్, శ్రీరామ్‌నగర్ ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అంబేద్కర్‌నగర్ అధ్యక్షుడు దిలీప్, నజీర్, ద్వారకానగర్‌కు చెందిన అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. పద్మానగర్ ఫేస్--2కు చెందిన భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌జైన్, మల్లారెడ్డి, దుర్గారెడ్డి, గణేష్, వీరేష్, శోభన్, నాగ, నరసింహ, రాజన్న తదితరులతో పాటు బాపునగర్ అధ్యక్షుడు జగదీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దయానంద్ హాజరయ్యారు. పూజ అనంతరం వివిధ కాలనీల నుంచి వచ్చిన నాయకులు, ప్రతినిధులను దేవరకొండ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయకుడి నామస్మరణతో మండపం పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఇవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి - పోలీస్



బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17:- ఇవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలనీ సబ్ డివిజన్ షీ టీం అధికారులు గురువారం రోజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నెల్ బి లో సైబర్ క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుకన్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామ న్నారు. షీ టీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధా నాన్ని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానఉపాధ్యా యులు డి.సురేందర్ మరియు ఉ పాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా వుండి సమస్యలను పరిష్కరించుకోవాలి

**విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్.**

జన్నారం, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : విశ్వబ్రా హ్మణులంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్క రించుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ అన్నారు. వి శ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవినగర్ కాలని వి నాయక మండపం వద్ద విశ్వకర్మ భగవాన్ చిత్రప టాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను జరుపుకున్నారు .అనంతరం గంగాధర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మ ణులంతా ఆర్థికంగా వెనుకబడివున్నారని ప్రభు త్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు అనం తరం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసి ల్దార్ బక్కయ్య, ఎస్ఐ గుర్రం ఉ దయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశం, ఉపసర్పంచ్ అప్పాల జలపతి లకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి నందయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మన్మధచారి రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, పూజారి నందయ్య అలియాస్ కల్వకోట నారాయణ, ఎస్. వెంకటేష్,తదితరులు పా ల్గొన్నారు.



# బాల్కొండ నియోజక వర్గంలో జోర్దార్ గ కొనసాగుతున్న గణేష్ పూజలు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా)విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17:- నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజక వర్గంలోని గ్రామాల్లో గణేష్ పూజలు జోర్దార్ గ కొన సాగుతున్నాయి. విఘ్నా లను తొలగించి.. విజయాలను అందించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉ ండాలని ఆకాంక్షిస్తూ, ఊరురా గణేష్ మండపాల భక్తులు గణేష్ఙ్ణ్ణి వేడు కొంటున్నారు. అనేక గణేష్ మండపల్లో భక్తులు జోరుగా భజనలు చేస్తూరు. ఇది ఇలా ఉండగా గత సంవత్సరశీ కంటే ఈ సంవత్సరశీ కేవలం మట్టి గణపతులనే ప్రతి ష్టించడం విశేషం. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని బాల్కొండ నియోజక వర్గంలోని గ్రామాల్లో సామజిక సేవా సంస్థలు ముందుకు రావడం తో విశ్వహిందూ పరిషద్ తరపున మట్టి వినాయకులను అనేక గ్రామాల్లో పంపిణీ చేసారు. ఈ సందర్బంగా బుధవారం రోజు బాల్కొండ లోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక గణపతి పూజ కార్యక్రమాన్ని మెడికల్ నరేందర్ ప్రారంభించి మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకు లను పూజించటం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి కాలుష్యాన్ని నివారించిన్నట్లు అయిందని అన్నారు. ప్రత్యేక పూజ లక్ష్మి ప్రసన్న కుటుంబం ద్వారా పూజ అనంతరం ప్రసాదం తో పాటు అల్పాహారం పంపిణి చేసారు, ఈ



కార్యక్రమంలో గణేష్ జోషి,అంబటి నవీన్,బోట్ల రవీన్ ప్రసాద్, మధుసూదన్ రాజు, సుంకరి శ్రీనివాస్, లింగా గౌడ్,ఠౌట్ గంగాధర్, సీరియల జగన్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు

**- ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి.**

**- నందిగామ తహశీల్దార్ సైదులు.**

**- నందిగామలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.**

నందిగామ:సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర న్యూస్); సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు అని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి అని,నందిగామ తహశీల్దార్ సైదులు అన్నారు.తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ,ప్రభుత్వ పాఠశాల తదితర కార్యాలయాలలో జాతీయ జండాలను ఆవిష్కరించి తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకుని, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సైదులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. నిజాం సైనిక దళాలైన రజాకార్ల దాడులు,అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు,సామాన్య ప్రజలు వివిధ రూపాల్లో పోరాటాలు సాగించారని తెలిపారు. ప్రజల పోరాటాలకు తోడు భారత ప్రభుత్వం చేపట్టిన



'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం,సమానత్వం కోసం వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ అధికారులతో పాటు స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజు,నందిగామ మండల వార్డుసభ్యుల ఫోరం అధ్యక్షుడు శివగళ్ల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేషమోని రాంచందర్, వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్,నాయకులు శివకుమార్ గౌడ్,,సురేష్,అగ్గి సురేష్ గౌడ్, గంగిశెట్టి మురళి,కుమ్మరి సురేష్,నరేందర్ రెడ్డి, అభిరెడ్డి,నోకియా,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుందాం

**- తెలంగాణ వీరులకు నిజమైన నివాళి అర్పిద్దాం.**

**- ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్**

**- ఈదులపల్లి ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం**

నందిగామ:సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర న్యూస్); ప్రజాస్వామ్య విలువలను కాపాడుకొని, తెలంగాణ వీరులకు నిజమైన నివాళి అర్పిద్దామని ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజూ అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజని,అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం



స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంధ్యారాణి శేఖర్,మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ నరసింహా గౌడ్,వార్డుసభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ యువత,మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చీకుమద్దూర్ గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన చీకమద్దూర్ సర్పంచ్ ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి




విజన్ ఆంధ్ర హత్నూర : తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భముగా హత్నూర మండల పరిధిలో చీకుమద్దూర్ గ్రామంలో గురువారం నాడు జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా చీకు మద్దూర్ సర్పంచ్ ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం ప్రాణ తాగ్యం చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్వాతంత్ర సమరయోధుల తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగిందని వారు తెలిపారు ప్రజాస్వామ్యం విలువలు రాజ్యాంగ స్పూర్తిని కాపాడుతూ ప్రజలకు పారదర్శకమైన జవాబుదారీతనంతో పనిచేయడమే తన లక్ష్యమని చీకుమద్దూర్ సర్పంచ్ ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి. అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం ఉప సర్పంచ్ కిషన్ బిజెపినాయకులు శ్రీశైలం వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఆపరేషన్ పోలోతోనే తెలంగాణకు విమోచనం

**- భాజపా మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి**
**- నందిగామలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.**
**- ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.**



నందిగామ: సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర న్యూస్): రజాకార్ల పాలనకు అడ్డుకట్ట వేయడానికి అప్పటి భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో తోనే 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం లభించిందని నందిగామ మండల భాజపా అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో జాతీయ జండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్ల అరవింద్ చారి మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించినప్పటికీ, తెలంగాణ ప్రాంతం అప్పట్లో నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు.రజాకార్ల అరాచక పాలనలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం లభించిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా గత ప్రభుత్వాలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను గౌరవించడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల ఆకాంక్షలు మరియు మనోభావాలను గౌరవిస్తూ గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ సింగ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు అశోక్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ అప్ప,లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శులు ఎంకిరాల నర్సిములు,హేమంత్ నాయక్,మండల ఉపాధ్యక్షులు మేడిశెట్టి కృష్ణమోహన్ గుప్తా,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి, మండల కోశాధికారి రాజశేఖర్,రామారావు, బాల్ శేట్టి సురేష్ గౌడ్,విక్రాంత్ గౌడ్,అన్నారం శ్రీనివాస్, సత్యం,డాక్టర్ దయాసాగర్,ప్రశాంత్,రమేష్,జెట్ట సంజీవ,లింగం తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళా

**నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు**

మునగాల సెప్టెంబర్17 (విజన్ ఆంధ్ర) : కోదాడలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు కోరారు. గురువారం మునగాలలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమానికి అర్హత ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు హాజరై అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని కాసర్ల కోటేశ్వరరావు ఆరోపించారు. నిరుద్యోగ యువతను గందరగోళానికి గురిచేసే బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళాపై నిరుద్యోగులు దృష్టి సారించి, తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి , నాయకులు, ఉప్పల జానకి రెడ్డి, ఓరుగంటి రవి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): కాటారం మండల బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విమోచన దినోత్సవ కన్వీనర్ బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.

అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధాని



మోదీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్, జిల్లా నాయకులు దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోగుల రాజేష్, మంత్రి సునీల్, ఉపాధ్యక్షులు ఇంజమూరి సదానందం, గాలి సారయ్యతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ



అందోల్ సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం బాలికల ప్రాథమిక పాఠశాలలో బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.విద్యార్థుల విద్యాభివృద్ధికి చిన్న సహాయం కూడా వారి భవిష్యత్తుకు గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుందనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నరేందర్ మోడీ జన్మదిన వేడుకలు




అందోల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా అల్లాదుర్గం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలలో ఉచితంగా విద్యార్థులకు పుస్తకాలు పెన్సిళ్లు , పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వెంకటేశ్వర దేవాలయంలో ప్రధానమంత్రి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.అలాగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లాదుర్గం పట్టణంలో జాతీయ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిన్నా భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాల్ల రాములు, ఓబీసీ మండల అధ్యక్షుడు నీలి రమేష్, కాయిదంపల్లి బూత్ అధ్యక్షుడు మహేశ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్,బీజేవైఎం అధ్యక్షుడు మద్దూరి శివాగౌడ్ , ఏబీవీపీ నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గోరి తహసీల్దార్ కార్యాలయం ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం వేడుకలు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 17, రేగొండ (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" వేడుకలను కొత్తపల్లి గోరి తహసీల్దార్ కార్యాలయం నందు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన అనంతరం నాయబ్ తహసీల్దార్ బి. శ్రీలత మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, తెలంగాణ విమోచనం కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులతో పాటు ఎందరో అమరవీరులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలు, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ గిర్ధవర్ సి. హెచ్ రాజ్యలక్ష్మి,సీనియర్ సహాయకులు కె. జ్యోత్స్న, జూనియర్ సహాయకులు పి. రాజయ్య, యన్. వెంకటేష్, యం. జ్యోతి, వి. శ్వేత, జి. అరవింద్ జీపివో లు సి హెచ్ రమేష్, కె. అమరేందర్ రెడ్డి, సి. హెచ్ సంపత్, రవీందర్, బి. బిక్షపతి, కె. సురేష్, జె. రాజారామ్ కార్యాలయం సిబ్బంది బి. ప్రేమలత, రజిత, త్రివేణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యము

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈరోజు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూమి కోసం,భుక్తి కోసం, తెలంగాణ విమోచనం కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులతో పాటు ఎందరో అమరవీరులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలు, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని



## తెలంగాణ త్యాగాల స్ఫూర్తితో ముందుకు!

### -సమైక్యతా దినోత్సవంలో శంభీపూర్ రాజు పిలుపు

### - పోరాటాలు, త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటాలు, ప్రజల ఐక్యత, ఉద్యమంలో పాల్గొన్న వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమైక్యతా



స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ....

**18-20% నష్టాలను గుర్తించరా..?12 లక్షల టన్నుల అదనపు ధాన్యంపై స్పష్టత ఏది? రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ల తిరుపతి, గౌరవ అధ్యక్షుడు కోరే రవి**

భూపాలపల్లి జిల్లా,సెప్టెంబర్ 17,రేగొండ (విజన్ ఆంధ్ర) : తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్నమి. రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కూడలిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందు సాగాలని రేగొండ మండల అధ్యక్షులు పున్నం రవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుల ధైర్యం సాహసం పోరాట స్ఫూర్తి నేటితరానికి తెలంగాణ(విమోచన) ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కూడలిలో జాతీయ జెండా ఆవిష్కరణ... తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిపున్నం రవిలి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని,



వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పున్నం. రవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, రేగొండ మాజీ ఎంపిటిసిలు శంకర్,మైస బిక్షపతి, శంకరయ్య, జిల్లా కార్యదర్శి గంగుల రమణారెడ్డి,నిమ్మల విజేందర్, కట్టంగూరి మనోహర్ రెడ్డి, వెంకటస్వామి, కూలెపాక సాంబయ్య, ఎడ్ల మల్లారెడ్డి, చుక్క జనార్ధన్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఆధ్వర్యంలో రేగొండలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం....

భూపాలపల్లి జిల్లా,సెప్టెంబర్ 17, రేగొండ (విజన్ ఆంధ్ర ): భారతీయ జనతా పార్టీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో బండి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిసిధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపెల్లి పాపయ్య హాజరై మాట్లాడితూ తెలంగాణ విమోచన కోసం ఎందరో మహానీయుల అమరవీరుల త్యాగాల తెలంగాణ ఆనాడు నిజాం సర్కార్ మన తెలంగాణ ప్రజల్ని అనేక విధాలుగా హింసించడం జరిగింది ఎంతోమంది సామాన్యులను కాల్చి చంపడం నిజాం సర్కార్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అనేక అరాచకాలకు పాటుపడడం జరిగింది. దీనిపై ఆనాటి కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని రజాకార్ల నుండి సెప్టెంబర్ 17 న విముక్తి తెలంగాణ విమోచన దినం గా విముక్తి పొందడం జరిగింది అని అన్నారు. అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికంటి రవి కిరణ్,



బిజెపి జిల్లా నాయకులు బండారి రవి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, జాలిగాపు రాజయ్య, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి,హ్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు సర్వ కుమారస్వామి, ఎల్లావుల రాజు,ఎంఎవి జిల్లా నాయకులు మాత శంకర్, కౌడగానే రాకేష్, మండల నాయకులు సామల సంతోష్, మేకల సాంబ రెడ్డి, మేకల రవీందర్, దేశ్మి రాజు బూత్ అధ్యక్షులు చల్ల విక్రం, నిమ్మల రాజేశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి అండగా ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

### -కుటుంబానికి రూ.36 వేల ఆర్థిక సాయం

గంభీరావుపేట సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చ చెందిన గెరిగంటి రాజు ఒక నెల క్రితం అకాల మరణం చెందిన నూతి నీ కుటుంబ సభ్యులను వారి యొక్క స్నేహితులు గురువారం పరామర్శించారు. తమతో కలిసి చదువుకున్న మిత్రుడు మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రాజు కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న స్నేహితులు తమ వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ తలకొంత చొప్పున నగదును సమకూర్చుకుని రూ.36 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఆ మొత్తాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## శేరి వెంకటాపూర్‌లో కొత్త పింఛన్ల వెరిఫికేషన్: హాజరైన ఏఈఓ, ప్రజాప్రతినిధులు

కోయిలకొండ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని శేరి వెంకటాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ల అర్హతల పరిశీలన కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి (ఏఈఓ) నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఈఓ గ్రామంలోని లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు సక్రమంగా అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి కృషి: గోటూరి రామచంద్రయ్య గౌడ్




చేవెళ్ల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం. కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమానత్వం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను సర్పంచ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన రోజని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం నాటి పోరాట యోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలందరూ ఐక్యతతో రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, ఉప సర్పంచ్ అనూషఅంజన్ కుమార్, వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిల్పకళ, చేతివృత్తులు, సంప్రదాయ నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారు.: బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

భూపాలపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ) శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విశ్వకర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ విశ్వకర్మ కులసంఘాల ప్రతినిధులు తమ వర్గానికి సంబంధించిన సమస్యలు, జనాభా గణాంకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాబోయే జనగణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో కుల వృత్తుల అభివృద్ధికి త్వరలో అవగాహన సదస్సులను నిర్వహించనున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విశ్వకర్మ వర్గాల్లోని కమ్మరి, కుమ్మరి, ఔసలి, వడ్లంగి, శిల్పి తదితర సంప్రదాయ వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో భవనం, స్థలం, అవసరమైన పరికరాల ఏర్పాటుపై కలెక్టర్‌తో చర్చించి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిల్పకళ, చేతివృత్తులు, సంప్రదాయ నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారని తెలిపారు. విశ్వకర్మ మంచి ఆర్కిటెక్చర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్‌పర్సన్ అంబాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, కౌన్సిలర్లు విశ్వకర్మ కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ : జిల్లా బి . సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బంగ్లా సమీపంలోని విశ్వకర్మ దేవాలయంలో నిర్వహించిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ చేతివృత్తులు, కళలు, శిల్పకళ, వాస్తుకళ, నైపుణ్యాలకు ఆద్యుడని అన్నారు. తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. చేతివృత్తిదారుల సంక్షేమం, వృత్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ జి. మమత, జిల్లా బి.సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి విష్ణునందన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనానికి కృత్రిమ కుంటలను వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమకు సమీపంలో ఏర్పాటు చేసిన కృత్రిమ బేబీ కుంటలను (ఆర్టిఫిషియల్ బేబీ పాండ్స్) వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

చిన్న, మధ్య తరహా వినాయక విగ్రహాలను ఆయా కృత్రిమ బేబీ కుంటల్లో నిమజ్జనం చేసి జిల్లా యంత్రాంగం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ముఖ్యంగా విగ్రహాల నిమజ్జనం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు ప్రాంతాల్లో చెరువులు, కుంటలు ఎండిపోవడంతో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జడ్చర్ల, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. చిన్న, మధ్య తరహా విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు ఆయా ప్రాంతాల్లో సిద్ధం చేశారు.

మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన కృత్రిమ బేబీ కుంటలు

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అప్పన్నపల్లి సమీపంలోని మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు పెద్ద కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. అలాగే పంచవటి స్కూల్ సమీపంలోని పార్క్ స్థలంలోనూ కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. వీటిలో చిన్న మధ్య తరహా విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అధికారులు తగిన చర్యలు తెసుకున్నున్నారు.

అలాగే ఐదు అడుగులకు పైగా ఎత్తు ఉన్న పెద్ద గణపతి విగ్రహాలను బైపాస్ రోడ్డు సమీపంలో నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన వాహనాల వద్దకు తీసుకురావాలని అధికారులు ప్రజలకు సూచించారు. అక్కడి నుంచి ఆయా విగ్రహాలను ప్రభుత్వ వాహనాల్లో బీచుపల్లికి తరలించి నిమజ్జనం చేయనున్నారు.

మహబూబ్‌నగర్ సమీపంలోని చిన్నదర్పల్లి చెరువులోనూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

దేవరకద్ర మున్సిపాలిటీలో...

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ రోడ్‌లోని చర్చి సమీపంలో బేబీ కుంటను ఏర్పాటు చేశారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో...

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం వద్ద, బీసీ హాస్టల్ వెనుక ఉన్న మూడో వార్డు పార్కులో, 8వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు.

భూత్పూర్‌లో...

భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ తండాలోనూ కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేశారు.

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ప్రజలు జిల్లా యంత్రాంగం సూచించిన నిబంధనలను పాటిస్తూ, తమకు సమీపంలోని కృత్రిమ బేబీ కుంటలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. కృత్రిమ బేబీ కుంటలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ అన్నారు.



# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భరత్ సింహారెడ్డి

**- వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**- ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరు**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం బ్రహ్మంగారి గుట్ట వద్ద శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి కార్యక్రమానికి హాజరై యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమాచారి, సంతోష్‌చారి, వెంకటేష్‌చారి, శేఖర్‌చారి, రాజేష్‌చారి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల్ కృష్ణ, సతీష్ చక్రవర్తి, నాగదీప్‌గౌడ్, పాపయ్యదొర, మహేష్, వర్మ, శివ, హేమంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్‌పై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నేరడిగొండ సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గరాంలో తెలంగాణ రాష్ట్రశీ లో ఎస్టీల రిజర్వేషన్ పెంచుతూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మూడేళు పూర్తయిన సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కర్ణ కెసిఆర్ చిత్రపాటని పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు మరిన్ని అవకాశాలు లభించేలా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నం.33, 2022 ప్రకారం ఎస్టీ రిజర్వేషన్‌ను 6 శాతం 10 శాతానికి పెంచినట్లు ప్రభుత్వ విద్యా ప్రవేశ పత్రాల్లోనూ పేర్కొనబడింది ఈ కార్యక్రమంలో చిన్న బుగ్గరాం గ్రామా పంచాయతీ సర్పంచ్ ఉజ్వల జాదవ్.ఉప సర్పంచ్ సుజాత జాదవ్. వార్డ్ సభ్యులు సుమన్ బాయి. కేతావత్ ధరసింగ్. గ్రామా సెక్రెటరీ.మాజీ సర్పంచ్ పవార్ విలాష్ రావు. గ్రామా నాయక్ చత్రు. దీ=చా నాయకుడు రుప్ చంద్ జాదవ్. దీ=చా నాయకుడు మొహాన్ రాథోడ్. రాథోడ్ బిమిని బాయి.జాదవ్ హిరలాల్. తదితరులుపాల్గొన్నారు

# చెరిపేస్తే చెరగని చరిత్ర నాటి సాయుధ రైతాంగ పోరాటం

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పైల్ల ఆశయ్య




జన్నారం, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : చేరిపేస్తే చెరగని చరిత్ర నాటి సాయుధ రైతాంగ పోరాటం అని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆ శయ్య అన్నారు.గురువారంరోజున తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలలో భాగం గా జన్నారం మండల కేంద్రంలో సీపీఎం నాయకు లు ఎర్ర జెండాలను పట్టుకొని భారీ ర్యాలీ తీశారు.

. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆశయ్య హాజరై మాట్లాడుతూ ప్రపంచ ప్రజా ఉద్యమ చరిత్రలో సెప్టెంబర్ 17 ఒక మహో జ్వల ఘట్టమని దానికి నేడు విమోచనమని, విద్రోహమని, ఎవరు ఏ పేరు పెట్టిన ఏ రాజకీయ రంగు పులిమిన దాని వెనుక నిలిచిన ప్రజల పోరాటం త్యాగాల చరిత్ర ఇది అని ఆకలి, అణిచివేతకు, వె ట్టి చాకిరికి, నిజాం నిరంకుశ పాలనకు,దొరల దోపి డీకి వ్యతిరేకంగా తిరగబడిన తెలంగాణ రైతుల పోరాట చరిత్ర అని అన్నారు. భూమి,బుక్తి, విముక్తి కోసం దొరల గడీల ముందు తలవంచుకో కుండా ఆత్మగౌరవం కోసం ప్రాణాలను ప్రణంగా పెట్టిన క మ్యూనిస్టు వీరుల చరిత్రను వక్రీకరించవద్దని అ న్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కామ్రే డ్ లింగన్న, పార్టీ సీనియర్ నాయకులు బుచ్చయ్య , అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ, ఒడిపల్లి ప్రమీల, దాసండ్ల రాజన్న, గుడ్ల రాజన్న, ఆత్రం రాజు, అత్రం రవి, దుర్గప్రసాద్, సోయం కిరణ్, పోతు విజయ, పర్ల కనకయ్య, చంద్రయ్య, యశోద, రాజేందర్, ప్ర కాష్, గడ్డం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంకెపల్లిలో ఘనంగా 'ప్రజాపాలన దినోత్సవం'

**-గ్రామపంచాయతీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ రెడ్డవేణి**

**-ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం: పాలకవర్గం**



వేములవాడ అర్బన్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ): వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా జెండా వందనం సమర్పించారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలను, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రతీకగా నిలిచే మహత్తరమైన రోజు అని కొనియాడారు. ప్రజాస్వామ్య ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి అందేలా గ్రామపంచాయతీ పాలకవర్గం అహరహం శ్రమిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, జి.పి.ఓ లక్ష్మి, ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య, వార్డు సభ్యులు నాంపల్లి నాగరాజు, మారవేణి కృష్ణవేణి, జెట్టి రాధా, చింతపల్లి మోహన్ రావు, నాగుల మమత, రెడ్డవేణి రాజు, జింక రామలక్ష్మి పాల్గొని మువ్వన్నెల జెండాకు నివాళులర్పించారు. వారితో పాటు అంగన్‌వాడీ టీచర్లు దేవలక్ష్మి, లక్ష్మి, సంధ్య, ఆశా వర్కర్ మచ్చ రేణుక, గ్రామ వేడుకలలో చురుగ్గా పాల్గొన్న గ్రామస్థులు మచ్చ తిరుపతి, బుచ్చయ్య, నారాయణ, బాలయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం ఫణంగా పెట్టిన రాజకీయ పార్టీలు

## బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్



మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర తమ స్వార్ధ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ ప్రజల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టే స్థాయికి రాజకీయ పార్టీలు దిగజారాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశమంతా ఆగస్టు 15 1947కు స్వేచ్ఛ వాయువులు పిలిస్తే 13 నెలల పాటు చిత్రహింసలకు నిజాము నవాబు రజాకార్ల వేధింపులకు గురై ఆపరేషన్ పోలో ద్వారా స్వేచ్ఛ వాయువులు పిలిచిన తెలంగాణ ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలను టిఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినం పేరుతో గోల్కొండపై జెండా ఎగిరేసి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను అటకెక్కించిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు దూరంగా ఉందని రెండు రాజకీయ పార్టీలు మైనార్టీ సంతృప్తీకరణ కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టాయి అన్నారు.. బిజెపి కేంద్ర ప్రభుత్వం 2023 నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో అధికంగా నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గల్లీ గల్లీలో ప్రతి కార్యాలయంలో ప్రతి విద్యా సంస్థలు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించి తెల్లానంగా నా విమోచన కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తామని ఆయన అన్నారు.. క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గమ్మ అశోక్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ స్టేట్ మీడియా ప్యానలిస్ట్ తుల ఆంజనేయులు మంచిర్యాల సీనియర్ నాయకులు పురుషోత్తం రాజు పెద్దపల్లి పురుషోత్తం గోలి రాము కోయ్యాల ఎమాజీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ అక్కల రమేష్ కమలాకర్ రావు జోగుల శ్రీదేవి జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్ రావు సోషల్ మీడియా కన్వీనర్ జయరామ్ రావు జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు కుర్రి చక్రవర్తి రంగ శ్రీశైలం.బీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల అశోక్ వర్ధన్ ఎస్టి మోర్చా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ రాథోడ్ యువమోర్చా అధ్యక్షులు ఏతం శివకృష్ణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న. జిల్లా కార్యాలయ కార్యదర్శి తోట మల్లికార్జున్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండ

మానకొండూరు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బుర్ర అనిల్, శ్రీధర్‌లకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో అందజేశారు. బుర్ర అనిల్‌కు రూ. 1,75,000, రూ. 51,000 విలువైన రెండు చెక్కులు, శ్రీధర్‌కు రూ. 7,000 విలువైన చెక్కు మంజూరైనట్లు తెలిపారు. చికిత్స ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో తాడికల్ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్ సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : కరీంనగర్ జిల్లాకేంద్రంలోని శ్రీ మైత్రి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాతను మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. తాడికల్ సర్పంచ్ అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆ ఆస్పత్రికి వెళ్లి సుజాతను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కవ్వంపల్లి సదరు వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాసగౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, తాడికల్ ప్యాక్స్ చైర్మన్ కీసర సంపత్, డైరెక్టర్ జనగామ రాజయ్య, నాయకులు ఆడెపు అజయ్, వెంగళ శ్రీనివాస్ ఉన్నారు.

## నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

చందుర్తి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా (తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా) సర్పంచ్ శ్రీ మరాఠి మల్లిక్ గారు త్రివర్ణ పతాకం ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ పూదూరి జీవన్ రెడ్డి గారు, పాలకవర్గ సభ్యులు శ్రీ మల్యాల సుగుణాకర్ గారు, దొబ్బల రాజు గారు, ఎల్లే కిషన్ గారు, చింతపంటి అజయ్ గారు, ఇల్లంతకుంట హేమలత దేవేందర్ గారు, మిడిదొడ్డి పద్మ అంజయ్య గారు, కార్యదర్శి జ్యోతి గారు, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కుల వివక్షపై సమరశంఖం.. పెరియార్‌కు ఘన నివాళి !

**అసమానతలపై అలుపెరుగని పోరు.. పెరియార్ ఆశయాలే స్ఫూర్తి**



బెల్లంపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : స్వీయ గౌరవ ద్రావిడ ఉద్యమనేత పెరియార్ ఈ.వీ. రామసామి 147వ జయంతి వేడుకలను పూలే--పెరియార్--అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని మహనీయుల విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

వేదిక అధ్యక్షుడు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పెరియార్ జీవితాంతం పోరాడారని అన్నారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన స్వీయ గౌరవ ఉద్యమాన్ని బలోపేతం చేశారని తెలిపారు. మహాత్మా జ్యోతీరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌లతో పాటు పెరియార్ సామాజిక మార్పు కోసం కీలక ఉద్యమాలు చేపట్టారని పేర్కొన్నారు.

మహిళలకు పురుషులతో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని పెరియార్ ఉద్యమించారని శ్రీహరి తెలిపారు. కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా ఆయన పోరాడారని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి పెరియార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, సంకె రవి, దుర్గం రాజయ్య, అక్కు కృష్ణ, గొడిసెల చంద్రమౌళి, గొడిసెల సరిత, జంజర్ల రవిరాజ్, సాగర్ల లక్ష్మణ్, మాటూరి కృష్ణ, తిరుపతి, కన్నూరి సమ్మయ్య, కాదశి ప్రకాష్, ముంజం ప్రేమకుమార్, మనోజ్, ఆగడి కార్తీక్, కొండేటి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్రను విస్మరించొద్దు..

**- విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి!**



బెల్లంపల్లి, సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : తెలంగాణ విమోచన కోసం ప్రాణత్యాగాలు చేసిన పోరాట యోధుల చరిత్రను విస్మరించొద్దని, సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని జాతీయ జెండాను పట్టణ అధ్యక్షురాలు దారా కళ్యాణి, రైల్వేస్టేషన్ ప్రాంతంలోని జెండాను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రజలకు వెంటనే విముక్తి లభించలేదన్నారు. రజాకార్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసిన అనంతరం ఆపరేషన్ పోలోతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. ఈ చారిత్రక విషయాలను భావితరాలకు తెలియజేసేలా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు

**- ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి.**

**- నందిగామ తహశీల్దార్ సైదులు.**

**- నందిగామలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.**

నందిగామ:సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర న్యూస్);సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు అని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి అని,నందిగామ తహశీల్దార్ సైదులు అన్నారు.తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ,ప్రభుత్వ పాఠశాల తదితర కార్యాలయాలలో జాతీయ జండాలను ఆవిష్కరించి తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకుని, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సైదులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.నిజాం సైనిక దళాలైన రజాకార్ల దాడులు,అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు,సామాన్య ప్రజలు వివిధ రూపాల్లో పోరాటాలు సాగించారని తెలిపారు.ప్రజల పోరాటాలకు తోడు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.

స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం,సమానత్వం కోసం వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ అధికారులతో పాటు స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజు,నందిగామ మండల వార్డుసభ్యుల ఫోరం అధ్యక్షుడు శివగళ్ల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేషమోని రాంచందర్,

వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్,నాయకులు

శివకుమార్ గౌడ్,,సురేష్,అగ్గి సురేష్ గౌడ్, గంగిశెట్టి మురళి,కుమ్మరి సురేష్,నరేందర్ రెడ్డి, అభిరెడ్డి,నోకియా,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా

ముథోల్, సెప్టెంబర్ 17: విజన్ ఆంధ్ర: ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధనా స్థానంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం, రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా. ఆకుల దినేష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించడం, వ్యవసాయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. జాతీయ గీతం, రాష్ట్ర గీతాల ఆలాపనతో కార్యక్రమం దేశభక్తి, రాష్ట్రాభిమానాన్ని చాటుతూ ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం వ్యవసాయ పరిశోధనా స్థానం సిబ్బంది తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో

## ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం

### జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ మారుతీ రెడ్డి



గంభీరావుపేటసెప్టెంబర్.17 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గంభీరావుపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ మారుతి రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మట్టి గణపతితోనే పర్యావరణ రక్షణ

పర్యావరణహితంగా మట్టి గణపతి – ఆదర్శంగా నిలుస్తున్న కమిటీ

ఇక్కడి కమిటీ తీసుకున్న నిర్ణయం జిల్లా వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. గత ఐదేళ్లుగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను పూర్తిగా నిషేధించి, సహజ సిద్ధమైన మట్టితో, సహజ రంగులతో గణపతిని తయారు చేయిస్తున్నారు. ఈ మట్టి గణపతి చూడడానికి అత్యంత ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా, నిమర్జనం తర్వాత పూర్తిగా భూమిలో కలిసిపోతుందని నిర్వాహకులు తెలిపారు.

ఎస్పీ జానకి కీలక వ్యాఖ్యలు :

ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ... "పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మట్టి గణపతులను ఏర్పాటు చేయడం ద్వారా మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించగలం. జిల్లాలోని ప్రతి మండలంలో, ప్రతి కాలనీలో మట్టి గణపతినే ప్రతిష్టించాలి. గణపతి నిమర్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరిగేలా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. భక్తులు పోలీసులకు సహకరించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మహిళా భక్తులు, యువకులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22/ఏ జాబితా నుంచి కాలనీల స్థలాలను తొలగించాలి

**- కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతి**

**- పద్మానగర్, మారుతినగర్ స్థలాలపై సమగ్ర పరిశీలనకు ఆదేశాలు**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చిన పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను పరిశీలించి, అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ మేరకు కాలనీవాసులతో కలిసి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ, ఐఏఎస్‌ను గురువారం కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పద్మానగర్, మారుతినగర్ కాలనీల్లోని ఇళ్ల స్థలాలను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థలాలకు సంబంధించిన అనుమతులు, పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలించి న్యాయపరంగా అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో 22/ఏ జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అనుమతులు, ఆధారాలు ఉన్నప్పటికీ కాలనీవాసుల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీశైలం గౌడ్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, అర్హత ఉన్న స్థలాలను 22/ఏ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సానుకూలంగా స్పందించిన కలెక్టర్

కాలనీవాసుల వినతిపై జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ సానుకూలంగా స్పందించినట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు. సంబంధిత ఆర్డీవో, ఎమ్మార్వో అధికారులను స్థలాల వివరాలను సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, జిల్లా కలెక్టర్ మను చౌదరీకి పద్మానగర్, మారుతినగర్ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణవిమోచన దినోత్సవం

**- కాంగ్రెస్పార్టీకార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్**



గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : గంభరావుపేట మండల కేంద్రంలోనికాంగ్రెస్ పార్టీ కార్యాలయం గురువారం జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ 1948 సెప్టెంబర్ 17 రోజున తెలంగాణ నిజాం నవాబుపై ఆనాటి భారత దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ఆధీనంలో హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ సారాధ్యంలో తెలంగాణ ప్రజల విముక్తి కోసం ఆపరేషన్ పోలో పేరిట నిజాం రాజు భాయ్ సైన్యాలు గర్జించడంతో భయంతో వనికిపోయి లొంగిపోయిన రోజే సెప్టెంబర్ 17 కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రతి జిల్లా మరి మండల ప్రభుత్వ మరియు పార్టీ కార్యాలయాలపై జెండా ఎగురవేసి అమరులకు నివాళు లర్పించాలని ఆదేశాల మేరకు జెండావందనాన్ని ఎగరవేసిన మండల అధ్యక్షులు. నిమ్మల తిరుపతి గౌడ్ జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజ్ వేర్ మండల ఉపాధ్యక్షులు బంగ్లా రాజు గౌడ్ తాహెర్ ,తాజ్ యాత్వర్ రేణుక కార్యదర్శి టేకుమల ప్రవీణ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కూడలి ప్రవీణ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ రావుల అంజిరెడ్డి శివాంది శ్రీనివాస్ సీనియర్ నాయకులు భాస్కర్ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్

కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టమన్నారు. ప్రజాస్వామ్య పాలన కోసం నాడు పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ పోరాట యోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ అంగోత్ సుగుణ, డి సి సి ప్రధాన కార్యదర్శి కుంభం సప్నారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమరి రమేష్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో




హాజరయ్యారు.

రోడ్డు ప్రమాద బాధితులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కాటారం మండల కేంద్రంలోని శంకరంపల్లి గ్రామపంచాయతీ లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ వార్డు మెంబర్ వేల్పుల రాజమల్లు- దేవక్క ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులకు వికలాంగుల పెన్షన్స్ తో పాటు ఇన్సూరెన్స్ అందేలా సంబంధిత అధికార్లతో మాట్లాడారు. ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, డి సి సి స్పోక్ పర్సన్ పంతకాని సమ్మయ్య, శంకరం పల్లి గ్రామ సర్పంచ్, మండల ఫోరం అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రావు, పాగె సురేష్, కోడిపెల్లి రాము, వీరితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా పాలనకు ప్రాధాన్యం సర్పంచ్ పులుమామిడి అశోక్




చేవెళ్ల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రజా పాలనకు ప్రధాన లక్ష్యాలని నాంచేరి గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు కల్పించేందుకు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామ ప్రగతికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరి సహకారంతో నాంచేరిని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సుడా చైర్మన్ పువ్వాళ్ళ

ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 27( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) కార్యాలయంలో జాతీయ జెండాను సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఎగురవేశారు.

ఈ సందర్భంగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ మరియు సుడా వైస్ చైర్మన్ అభిషేక్ అగస్త్య తో కలిసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజా సంక్షేమం పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడాకు సంబంధించిన అధికారులు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఇతర ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు



# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**- పారిశుధ్య కార్మికులు సమయపాలన పాటించాలి -మేయర్ మూడ్ గణేష్**



కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) : విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. గురువారం ఉదయం కొత్తగూడెం డివిజన్ అటెండెన్స్ పాయింట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ విధులకు తప్పనిసరిగా హాజరై, సమయపాలన పాటించాలని సూచించారు. డివిజన్లలో పారిశుధ్యంపై వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జవాన్లు పని వేళల్లో క్షేత్రస్థాయిలో కార్పొరేటర్లు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తితో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి..

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య వెల్లడి..**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..**



ఇల్లందు, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. వై. చిన్నప్పయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక బాధ్యతలను ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్థు లు బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి, సమాజ అభివృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**థర్మల్, సోలార్ విద్యుత్‌తో పాటు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి అడుగులు - ఏ. మనోహర్**




కొత్తగూడెం బ్యూరో, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ (సీపీడీపీ) ఏ. మనోహర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర గీతాలను ఆలపించి ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ. మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు సింగరేణి బొగ్గును సరఫరా చేస్తోందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో పాటు క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ సింగరేణి విస్తరిస్తోందని పేర్కొన్నారు. సింగరేణికి తాడిచర్ల--2, పీకేటీ డీప్‌సైడ్ బొగ్గు బ్లాకులు మంజూరు కావడంతో పాటు కర్ణాటకలోని దేవదుర్గ ప్రాంతంలో కాపర్, గోల్డ్ మైనింగ్ ఎక్స్‌ప్లోరేషన్ హక్కులు లభించాయని తెలిపారు. సంస్థ అభివృద్ధితో పాటు తెలంగాణ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఉద్యోగులు, అధికారులకు పిలుపునిచ్చారు. జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ ఉ సెక్యూరిటీ) కే. అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ పిట్ సెక్రటరీ ఆర్. సంజిత్, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీరివేంకటాపూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



కోయిలకొండ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ) : కోయిలకొండ మండలం సీరివేంకటాపూర్ గ్రామంలో "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కే. రాజేశ్వర్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం, నాటి హైదరాబాద్ సంస్థానాధీశుడు నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి తలవంచి స్వదేశీ యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు పునాది పడిన ఈ రోజును పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణంలో వేడుకలు జరిపినట్లు తెలిపారు.

??ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### - లాల్ సింగ్ తండాలో జెండా ఎగురవేసిన సర్పంచి శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల, సెప్టెంబర్, 17(విజన్ ఆంధ్ర): కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లాల్ సింగ్ తండాలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సర్పంచి శ్రీనివాస్ నాయక్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజుగా ప్రతి సంవత్సరం ప్రతి సెప్టెంబర్ 17న విజయ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన రోజు అని ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు తెలుసుకోవాల్సిన గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వరుణ్ కుమార్, వార్డు సభ్యులు చంప్లీ బాయి, గోపాల్ నాయక్, యువకులు అంబర్ సింగ్ నాయక్, జయరాం నాయక్, అజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

చేవెళ్ల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని భావితరాలకు అందిస్తూ, దాని చారిత్రక నేపథ్యాన్ని ప్రజలకు వివరించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, చైతన్య డిగ్రీ కళాశాలల్లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వాస్తవాలు, వక్రీకరణలు అంశంపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. నిజాం రజాకార్లు, పటేల్ - పట్వారీలు, దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాడారని తెలిపారు. ఈ చరిత్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరిస్తున్నాయని ఆరోపించారు. ఈ ఉద్యమంలో సుమారు 4 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, 3 వేల గ్రామాలకు విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఉందని వివరించారు.



జాగిర్దారీ రద్దు, భూ పరిమితి చట్టాలతో పాటు దేశంలో భూ సంస్కరణల అంశాలను పాలకుల ముందుకు తీసుకురావడంలో ఈ పోరాటం కీలక పాత్ర పోషించిందన్నారు. చరిత్రలోని వాస్తవాలను విద్యార్థులు తెలుసుకుని, వాటిని సమాజానికి చేరవేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి చందు, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షుడు విష్ణు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్ పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత ప్రధాని నరేంద్ర మోదీ

### - కుల్కచర్లలో రక్తదాన శిబిరం నిర్వహించిన బీజేపీ నాయకులు.

కుల్కచర్ల, సెప్టెంబర్, 17(విజన్ ఆంధ్ర): దేశం గర్వించదగ్గ నేత ప్రధాని నరేంద్ర మోదీ అని బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాదరావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కుల్కచర్ల బీజేపీ కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రహ్లద రావు మాట్లాడుతూ.... సేవా సంకల్పం మానవతా మార్గం అనే నినాదాన్ని ప్రధాన్ని సూచించడం జరిగిందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయంలో ప్రమాదాల భారినపడిన వారి ప్రాణాలను రక్షించే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రధాని జన్మదినం



సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, కుల్కచర్ల సర్పంచి అంజిలయ్య, ఉప సర్పంచి విజయ్ కుమార్, దిశా కమిటీ సభ్యులు జానకీరాం, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి హన్మంతు, నాయకులు వెంకటయ్య గౌడ్, సౌమ్య రెడ్డి, హరికృష్ణ, మోనాచారి, అంజి, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## కోయిలకొండలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

కోయిలకొండ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని కోయిలకొండ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం సమర్పించిన అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల శేఖర్ మాట్లాడారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నాటి రోజుల్లో వీరోచితంగా పోరాడిన అమరవీరులను, ఉద్యమకారులను ఆయన స్మరించుకున్నారు. అమరులు కలలు గన్న బంగారు సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ??ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, మాజీ అధ్యక్షులు జీన్గరి రవీందర్, మీడియా కన్వీనర్ రామస్వామి, ఎంపీడీఓ ధనుంజనేయ గౌడ్, ఎంపీఓ వెంకట్రాములు, తహసీల్దార్ దీపక్ రావు, ఎంఈఓ మిన్హాజుద్దీన్, వ్యవసాయ అధికారి హేమారెడ్డి, ఏపీఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర

### - తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో ఏరియా జీఎం వెంకటరమణ

కొత్తగూడెం బ్యూరో, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించగా, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన బొగ్గును ఉత్పత్తి చేసి, రవాణా చేయడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధికి సింగరేణి సంస్థ తన వంతు సహకారం అందిస్తోందని, సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ నాయకత్వంలో సంస్థ అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందని



పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పిలుపులను పాటిస్తూ వాటిని అమలు చేయడంలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఎస్ఓటు జీఎం ఎం. గోవిందరావు, డీజీఎం (ఫైనాన్స్) ఐ. సుధీర్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# విష సర్పాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కుల్కచర్లలో పామును పట్టుకుంటున్న స్నేక్ క్యాచర్ మహ్మద్ ఆజామ్.



కుల్కచర్ల, సెప్టెంబర్, 17(విజన్ ఆంధ్ర): విష సర్పాల పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని స్నేక్ క్యాచర్ మహ్మద్ ఆజామ్ సూచించారు. కుల్కచర్ల అంగడి బజార్ కాలనీలో నాగుపాము కనిపించడంతో స్థానికులు స్నేక్ క్యాచర్ ఆజామ్ కు సమాచారం అందించారు. పాము ఉన్న ప్రదేశాన్ని 20 నిమిషాల పాటు గాలించి పామును పట్టుకున్నాడు. ప్లాస్టిక్ డబ్బాలో బంధించి అటవీశాఖ అధికారులకు అప్పగించనున్నట్లు ఆయన తెలియజేశారు. పామును బంధించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజలకు ఎక్కడైనా పాములు కనిపిస్తే భయాందోళనకు గురికాకుండా తమ ఫోన్ నంబరు 63015 67044 సమాచారం అందించాలని సూచించారు.

# చలానాలు కట్టించారు.. పట్టాలు మరిచారు!

## జీవో 76పై పేదల ఎదురుచూపులు.. వెంటనే పట్టాలు ఇవ్వాలని ఎంసీపీఐ(యూ) డిమాండ్..




బెల్లంపల్లి, సెప్టెంబరు 17 విజన్ ఆంధ్ర : జీవో 76 కింద చలానాలు చెల్లించి ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేదలు, మధ్యతరగతి కుటుంబాల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. చలానాలు కట్టించిన తర్వాత పట్టాల పంపిణీలో జాప్యం చేయడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. దశాబ్దాలుగా సింగరేణి భూముల్లో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు జీవో 76 కింద క్రమబద్ధీకరణ చేపట్టారని తెలిపారు. 125 గజాలకు పైబడిన స్థలాలకు నిర్ణయించిన మార్కెట్ ధర ప్రకారం పలువురు లబ్ధిదారులు రూ.వెయ్యి నుంచి లక్ష రూపాయల వరకు చలానాలు చెల్లించారని చెప్పారు.

అప్పులు తెచ్చి, బంగారం తాకట్టు పెట్టి మరీ చలానాలు చెల్లించినవారు ఉన్నారని, అయినప్పటికీ ఏళ్లుగా పట్టా సర్టిఫికెట్లు అందకపోవడంతో కేవలం రశీదులతోనే తిరుగుతున్నారని అన్నారు. పట్టా పత్రాలు లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం, మరమ్మతులకు రుణాలు పొందడంలో, ఆస్తి బదలాయింపు తదితర విషయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసినప్పటికీ మిగిలిన వారికి ఎందుకు ఇవ్వడం లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాల పంపిణీ విషయంలో రాజకీయ జాప్యం జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు స్పందించాలని కోరారు. జీవో 76 బాధితులను ఏకం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఎంసీపీఐ(యూ) నేతలు తెలిపారు. పట్టాలు వెంటనే పంపిణీ చేయకపోతే చలానా రశీదులతో నిరసనలు చేపడతామని, అవసరమైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంసీపీఐ(యూ) పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల సర్కిల్--55, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ శ్రీ డి. శంకర్ సింగ్‌తో పాటు కుత్బుల్లాపూర్ జోనల్ అధికారులు, జీడిమెట్ల సర్కిల్ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తుచేసుకున్నారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతోపాటు పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలనకు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు, సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముద్దెంగూడలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన



షాబాద్, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామంలో గురువారం సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం వెల్స్పన్ ఫౌండేషన్ సహకారంతో జనవికాస్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ నిపుణులు జి. శ్రీకాంత్ మాట్లాడుతూ సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత,ప్రయోజనాలను రైతులకు వివరించారు. సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచుకునేందుకు మల్టీ లేయర్ క్రాపింగ్, కూరగాయల సాగు, వరి--చేపల సమీకృత సాగు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ వంటి విధానాలను వివరించారు.సి ఈ ఓ సంపత్ కుమార్ రైతులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్షలు, కిచెన్ గార్డెన్లు, జీవ ఎరువులు, బయో కంట్రోల్ ఏజెంట్లు, మిశ్రమ పంటల సాగు, ఆరు నెలల ప్రదర్శన,మోడల్స్, బయో-రిసోర్స్ సెంటర్, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ వంటి స్థిరమైన జీవనోపాధి, ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా నేల సారాన్ని, నేలలోని సేంద్రీయ కార్బన్‌ను పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.అలాగే రైతులకు సేంద్రీయ ధృవీకరణ ప్రక్రియ, భవిష్యత్తులో సేంద్రీయ ఉత్పత్తులకు ఉన్న మార్కెటింగ్ అవకాశాలు, ఎగుమతులు, మెరుగైన మార్కెట్ ధరలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఎఫ్ పి ఓ ల ద్వారా మార్కెటింగ్ వంటి అంశాలను వివరించారు. వెల్స్పన్ ఫౌండేషన్ సహకారంతో రైతులకు మార్కెట్ అనుసంధానం మరియు సేంద్రీయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఉప సర్పంచ్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, రైతులు లింగం, వెంకటయ్య, డెమో యూనిట్ రైతు గోపాల్, సంస్థ ప్రతినిధులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రైతుల్లో సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించడం, సాగు ఖర్చులను తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను కల్పించడం మరియు రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యాలుగా వివరించారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల ముఠా అరెస్ట్

## 10 ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్ చోరీ.. 39 కిలోల వైర్ స్వాధీనం

మల్యాల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర):జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి వాటిలోని కాపర్ వైర్లను దొంగిలిస్తున్న ముఠాను మల్యాల పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠా సభ్యులు గత కొన్ని నెలలుగా రాత్రి వేళల్లో గ్రామ శివార్లలోని వ్యవసాయ పొలాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

నిందితులు ప్రత్యేక పరికరాలతో ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి వాటిలోని కాపర్ వైర్లను దొంగిలించేవారు. అనంతరం ఆటోలో వైర్లను తరలించి ముద్దలుగా చేసి విక్రయించి వచ్చిన డబ్బును పంచుకునేవారని పోలీసులు తెలిపారు.

విచారణలో మల్యాల, వెల్గటూర్, ధర్మపురి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లోని వివిధ గ్రామాల్లో మొత్తం 9 దొంగతనాలకు పాల్పడి, 10 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లను దొంగిలించినట్లు వెల్లడైందని పేర్కొన్నారు.

నిందితుల నుంచి ఒక ప్యాసింజర్ ఆటో, ఒక మొబైల్ ఫోన్, 39 కిలోల కాపర్ వైర్‌తో పాటు ట్రాన్స్‌ఫార్మర్లను తెరవడానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో తపాలా బాబు మల్యాల గ్రామం ప్రస్తుతం పరారీలో ఉండగా, కోట శ్రీను, పల్లపు సురేష్, సూర సురేష్‌లను నిందితులుగా పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న తపాలా బాబును పట్టుకునేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన మల్యాల ఎస్ఐ సందీప్ కుమార్, కానిస్టేబుళ్లు రాజేందర్, ఆంజనేయులు, విక్రాంత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# పేదల పట్టాలకు మోక్షమెప్పుడు?

## -జీవో 58, 59, 76 కింద వెంటనే పట్టాలు పంపిణీ చేయాలి: మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

## -ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా.. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్

బెల్లంపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : పేదల భూ హక్కులకు సంబంధించిన పట్టాల పంపిణీలో జాప్యం ఎందుకని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో 58, 59, 76 కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కార్యాలయం ఎదుట బైఠాయించి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. పేదలకు భూమిపై హక్కు కల్పించాలనే ఉద్దేశంతో గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవో 58, 59, 76 కింద పట్టాల మంజూరుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పట్టాలు చేతికి అందకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పట్టాల కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

మంజూరు ప్రక్రియ పూర్తయిన పట్టాల పంపిణీలో జాప్యం చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. పేదలకు సంబంధించిన భూ సమస్యలను ఇకనైనా ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు దక్కాల్సిన హక్కు పత్రాలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు.

పట్టాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. జీవో 58, 59, 76 కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం దుర్గం చిన్నయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న పట్టాల వివరాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన పట్టాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

జన్నారం, సెప్టెంబర్ 17 (1విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగా ణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాల యం ఆవరణలో మండల అధ్యక్షులు అజ్మీరా నం దు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజ ల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు ఘనంగా నివాళులు అర్పించారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ తరతరాల అణిచి వేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని ని రంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగిం చి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అన్నారు.సమ్మక్క-సారలమ్మల పోరాటం నుం చి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అన్యా యాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావమని, ఆ సు దీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి మేకల మాణిక్యం, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, నా యకులు మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, ముత్యం సతీష్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు కు దిరే వెంకన్న, పంకజా, శంకర్ గౌడ్, పాపాగౌడ్, షాకి ర్, గంగన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విమోచన పోరాట చరిత్రను యువత తెలుసుకోవాలి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**



చేవెళ్ల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విమోచన పోరాట చరిత్రను నేటి యువత తెలుసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ అన్నారు. చేవెళ్ల బస్టాండ్ ఎదురుగా అఖిల భారత విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని తెలిపారు. నిజాం, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటాన్ని గుర్తుచేశారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో ప్రారంభమైందన్నారు. సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని వివరించారు. విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నగర కార్యదర్శి శ్రీకాంత్, హారిక, లోకేష్, హరికృష్ణ, చరణ్, అవినాష్, రాఘువేందర్, శ్రీశాంత్, అక్షయ, సింధ, పద్మజా, శివశ్రీ, అక్షిత పూర్వ నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ సమితికి చీఫ్ విప్ పట్నం భారీ విరాళం

**-రూ. 3 లక్షల 51 వేల విరాళం అందజేత.**



తాండూరు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) హిందూ ఉత్సవ సమితికి శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి భారీ విరాళం అందజేశారు. గురువారం తాండూరు పట్టణంలోని ఆయన నివాసం హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులకు చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి రూ.3 లక్షల 51 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు తాండూరు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. భారీ విరాళం అందజేయడం పట్ల మహేందర్ రెడ్డి కి హిందూస్తా సమితి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి బీర్కట్ రఘు, కోశాధికారి అంతారం కిరణ్, ఉపాధ్యక్షులు అస్తికర్ ఆశిష్, ఉన్నారు.

# కమ్యూనిస్టు, కాంగ్రెస్ పోరాటం తోనే దేశానికి విముక్తి : ఎమ్మెల్యే సామేలు

**-తెలంగాణ సాయుధ పోరాటంలో ధర్మారం ముందు నిలిచింది**

**-సాయుధ పోరాటానికి సంకేతం పంపిన గడ్డ తుంగతుర్తి**

**-కమ్యూనిస్టుల త్యాగం వెలకట్టలేనిది**

**-బీజేపీకి త్యాగాలు పోరాటాలు తెలవదు**

**- 3 ఎకరాలు ఉన్న జగదీష్ రెడ్డికి, 150 ఎకరాలు ఎక్కడి నుండి వచ్చింది**

**- చెప్పులు లేని జగదీష్ రెడ్డికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడివి**



అడ్డగూడూరు, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల పోరాటంతోనే దేశానికి విముక్తి లభించిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని ధర్మారంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధర్మారం ముందు వరుసలో నిలిచిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందు ఉండి కొట్లాడిన కాబట్టి నేను చనిపోయిన ఈ చిహ్నం చిరస్థాయిగా గుర్తుగా ఉండాలనే ఉద్దేశంతో ధర్మారం చెరువు కట్టకు అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంకేతం పంపిన గడ్డ తుంగతుర్తి అని అలాంటి చరిత్ర తుంగతుర్తి నియోజకవర్గానికి ఉండడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సాయుధ పోరాటానికి ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కాటూరి రామచంద్ర రెడ్డి, మందుల లెబి, బీవీన్, స్వరాజ్యం, సీఎల్, నల్ల నరసింహ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల చరిత్ర మర్చిపోలేనిదని గుర్తు చేశారు. నైజాం ప్రభుత్వం ఉస్మాన్ అలీ ఖాన్, కాసిం రజీమీ దొరలతో, దేశ్ముకులతో జంట కట్టి పేద ప్రజలను దోపిడీ చేస్తే 1948లో నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న (13 నెలల) తర్వాత స్వాతంత్రం వచ్చిందని అన్నారు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని నల్లగొండ అంటేనే ఒక చరిత్ర అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల త్యాగం మహోన్నత మైనదని కొనియాడారు. నైజాం ప్రభుత్వం ఆగడాలు చేస్తుంటే కమ్యూనిస్టులు ఏకమై రాష్ట్రంలో అరాచకం మొదలవుతుందని గుర్తించి కంట్రోల్ చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో 'కమిషన్ పోలో' అని నామకరణం చేసి పోరాటం చేయడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ పోరాటం ద్వారా నైజాం ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సరెండర్ అయిందని గుర్తు చేశారు. బీజేపీకి విమోచన దినోత్సవానికి ఎలాంటి సంబంధం లేదని అప్పుడు బీజేపీ పార్టీని పుట్టలేదని అన్నారు. బీజేపీకి త్యాగాలు, పోరాటాలు తెల్వదని అన్నారు, సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని, తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు అని, తెలంగాణకు విముక్తి కలిగిన రోజు అని పేర్కొన్నారు. ఎంతోమంది తెలంగాణ అమరవీరుల పోరాటాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని 1969లోనే తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆనాడే 369 మంది నేల రాలారాన్నారు. మలిదశ ఉద్యమం మొదలై ఎంతోమంది విద్యార్థులు అమరులైతే తెలంగాణ వచ్చిందని వారి త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారికి చిహ్నంగా ఈ స్థూపం విరజిల్లాలని అమరవీరులకు, కాల్చి వేయబడ్డ వాళ్లకు ఈ స్థూపం దిక్సూచిగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తనతో పాటు ఉద్యమం చేసిన నాయకులను గుర్తు చేసుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో చరిత్రలో లేని మెజార్టీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నియోజకవర్గ ప్రజలకు అందేలా చూడడం నాబాధ్యత అని అన్నారు. బిక్కేరు వాగుపై చెక్ డ్యాంలు నిర్మించడం ద్వారా సాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏటీసి భవన నిర్మాణాలను తొందర్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు బువ్వ కోసం కొట్లాడితే, పైనే ఉన్న నాయకులు భూముల కోసం కొట్లాడారని, సామాన్య కార్యకర్తగా ఉన్నప్పుడు మూడు ఎకరాల భూమి ఉన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి 150 ఎకరాల భూమి ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. చెప్పులు కూడా లేని జగదీశ్వర్ రెడ్డికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడివంటూ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ ద్రోహుల భరతం పడతామని, అక్రమంగా సంపాదించుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, తాహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, సర్పంచ్ మేకల మేరీ ఆనంద్ ఆయా గ్రామాల సర్పంచ్లు బాలశౌరి, రమేష్, సోమనారాయణ, అంబేద్కర్, లింగస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య కాంగ్రెస్ నాయకులు జోజి, సైదులు, సత్యనారాయణ, సోమిరెడ్డి, రమేష్, రవీందర్ రావు, నరేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, ఉమేష్ ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

భూపాలపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ) : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం, ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలను స్మరించుకుంటూ ప్రజాపాలన విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య పట్టణ అధ్యక్షులు దాట్ల శీను, వైస్ చైర్మన్ అంబాల శీను మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావద్దేవన్ చల్లూరి మధు సాంబమూర్తి చల్లూరు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ సైన్యం.. భూస్వాముల కోసమే!

**-- సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్ ఆరోపణ**

**-- సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నారని బీజేపీపై విమర్శలు**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాటం భూమి, విముక్తి కోసం సాగిన ప్రజా ఉద్యమమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్ అన్నారు. భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం--రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుతోనే తెలంగాణ ప్రజలు సాయుధ పోరాటంలోకి వచ్చారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను గురువారం షాపూర్‌నగర్‌లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూసఫ్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను సంఘటితం చేశారని పేర్కొన్నారు. భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచే ఉద్యమం సాగిందన్నారు. నిజాం పాలన అంతం దశకు చేరుకున్న సమయంలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే భూస్వాముల భూములు పేదల చేతుల్లోకి వెళ్తాయనే భయంతోనే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో విలీనం అంశం ముందుకు వచ్చిందని ఆరోపించారు. హైదరాబాద్ సంస్థానంలోకి భారత సైన్యం ప్రవేశించిన అనంతరం నిజాంను రాజ్‌ప్రముఖ్‌గా కొనసాగించడం ప్రజల ప్రయోజనాల కోసం కాదని యూసఫ్ విమర్శించారు. భూస్వాముల ప్రయోజనాలను కాపాడేందుకే అప్పటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో



కమ్యూనిస్టుల పాత్రను విస్మరించి చరిత్రను మరో విధంగా చిత్రీకరించడం సరికాదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఆ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం హిందూ--ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు విమర్శించారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్, సీపీఎం నాయకుడు శ్రీనివాస్‌తోపాటు రాజేష్, రమేష్, మహేష్, భీష్మ, సుంకిరెడ్డి, శేఖర్, ప్రవీణ్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ జెండాను ఎగురవేసిన డిప్యూటీ కమిషనర్**

**అధికారులు, సిబ్బంది సమక్షంలో వేడుకలు**

దుండిగల్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ లక్ష్మయ్య, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్ కుమార్, వార్డు అధికారులు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూపాలపల్లి అటవీ (ఏకోపార్క్) భూములపై సీఎం వ్యాఖ్యలు అవాస్తవం..

కాంగ్రెస్ భూములు కబ్జా చేసేందుకే 22A ను తీసుకువచ్చింది. వాస్తవాలను వక్రీకరించి సభను తప్పుదోవ పట్టించొద్దు. తన సొంత ఆదాయ వనరులు పెంచుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నాడు. తాను 106 ఎకరాలు కబ్జా చేసినట్టు నిరూపిస్తావా...?దమ్ముంటే 106 ఎకరాల ఫారెస్ట్ భూమికబ్జాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

భూపాలపల్లి పట్టణంలోని 106 ఎకరాల అటవీ భూములపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ...భూపాలపల్లి పట్టణంలోని 106 ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం తనకు దారాదత్తం చేసిందని ముఖ్యమంత్రి పేర్కొనడం సత్యదూరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూర్బన్ నిధులతో జయశంకర్ ఎకో పార్క్‌ను అభివృద్ధి చేశామని, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లలకు ఆట స్థలంగా ఉపయోగపడేలా తీర్చిదిద్దామని తెలిపారు. 106 ఎకరాల భూములకు సంబంధించిన పూర్వాపరాలను ముఖ్యమంత్రి తెలుసుకోవాలని సూచించారు. 1985లో మహమ్మద్ అబ్దుల్ కాసిం అనే వ్యక్తి వరంగల్ కోర్టులో కేసు వేశారని, అనంతరం న్యాయస్థానాల్లో జరిగిన విచారణల నేపథ్యంలో 2021లో ఈ భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూమి అని తీర్పు వెలువడిందని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీ నడుస్తున్న సమయంలో ఈ భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించగా, అటవీ



అధికారులతో మాట్లాడి అక్కడ వాహనాలను సీజ్ చేయించి కేసులు నమోదు చేయించడంజరిగింది. భూపాలపల్లి పట్టణ ప్రజల ప్రయోజనాల కోసం 2021లో అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ సహకారంతో, హైదరాబాద్ లోని అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, అనంతరం 2024లో సుప్రీంకోర్టు తీర్పుతో భూమి అటవీ భూమిగానే నిర్ధారణ అయిందని వివరించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగుళ్ళపల్లికి వచ్చిన సందర్భంగా తనపై ప్రశంసలు కురిపించారని, అనంతరం 2023 ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా భూపాలపల్లికి వచ్చి 1,400 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేశారంటూ ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. ఆ ఆరోపణలపై ఇప్పటికే క్రిమినల్, పరువు నష్టం కేసులు దాఖలు చేశామని, కేసులు విచారణలో ఉన్నాయని తెలిపారు.

తాజాగా 106 ఎకరాల భూమిపై చేసిన ఆరోపణల విషయంలోనూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

22ఏ భూముల అంశంపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాష్ట్రంలోని భూముల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని గండ్ర డిమాండ్ చేశారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే భూముల వ్యవహారాల్లో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే స్వతంత్ర న్యాయ విచారణకు ముందుకు రావాలని సవాల్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై విమర్శలతో కాలం గడుపుతోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటీలు, కులగణనకు సంబంధించిన హామీలు, దళిత బంధు, గిరిజన సంక్షేమ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

జయశంకర్ ఏకో పార్క్ అభివృద్ధికి తన ఎమ్మెల్యే పదవీకాలంలో డిఎంఎఫ్టి నిధులను మంజూరు చేసి కృషి చేశామని, ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పార్కును అభివృద్ధి చేశామని తెలిపారు. అలాంటి ప్రజా ప్రయోజన ప్రాజెక్టును వ్యక్తిగత లాభంతో ముడిపెట్టడం ముఖ్యమంత్రి అవివేకానికి నిదర్శనమన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి అసత్య ఆరోపణలు చేయడం మానుకొని, వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని హెచ్చరించారు.

# జాతీయ కరాటే విజేతలకు ఘన సన్మానం

**బెంగళూరు పోటీల్లో 16 మంది విద్యార్థుల ప్రతిభ**

**28 పతకాలతో తెలంగాణకు కీర్తి.. పున్నారెడ్డి అభినందనలు**




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): బెంగళూరులో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కుత్బుల్లాపూర్‌కు చెందిన విద్యార్థులు సత్తాచాటి తెలంగాణకు గర్వకారణంగా నిలిచారు. భూమ్స్ క్రీడా అకాడమీకి చెందిన 16 మంది విద్యార్థులు జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని కటా, కుమిటే విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. పోటీల్లో మొత్తం 28 పతకాలు సాధించి తమ ప్రతిభను చాటారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని అకాడమీలో ప్రత్యేకంగా విజయోత్సవ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి విజేతలను ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన కొనసాగించాలని పున్నారెడ్డి సూచించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి శిక్షణ అందించిన కృష్ణ మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం...

బెల్లంపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమంలో స్థానిక సంస్థల పాత్రను గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పట్టణ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రజాసేవకు అంకితమై పనిచేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మేనేజర్ మజహర్, ఆర్వో భుజంగరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) :భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గంభీరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారికి బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ గారి జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహిస్తూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకమైన రోజు. "మోదీ గారి సంకల్పం -- వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రపంచంలో మూడో ఆర్థిక దేశంగా అభివృద్ధికి దేశ ప్రగతికి మార్గం అన్నారు. ప్రజాసేవే బీజేపీ కార్యకర్తల లక్ష్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శి రాజు నాయకులు బండ దేవయ్య శ్రీనివాస్ చారి శ్రీనివాస్ సర్వోత్తమ్ నర్సింలు కృష్ణ కాంత్ యాదవ్ రవీందర్ నాయక్ దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ రాజు శ్రీనివాస్ గౌడ్ రమేష్ రాజేష్ చారి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిసెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయానికి చేరుకున్న చైర్మన్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ నిరంజన్

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన, చారిత్రాత్మకమైన రోజన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజా పాలనకు మార్గం సుగమమైందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తుర్రేబాజ్ ఖాన్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు తదితరుల పోరాటాలు, త్యాగాలు తెలంగాణ ప్రజలకుస్ఫూర్తిదాయకమన్నారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ, గ్రంథాలయ ఉద్యమం, స్వామి రామానంద తీర్థ తదితరుల కృషి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు ప్రజల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి కడుపునిండా తిండి, నాణ్యమైన విద్య, సొంత ఇల్లు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

జిల్లాలో 29,683 మంది రైతులకు రూ. 299.35 కోట్ల రుణమాఫీ, రైతుభరోసా కింద 1,27,151 మంది రైతులకు రూ. 145 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. 21,806 మంది రైతుల నుంచి 12.58 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 298.21 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. 1,123 వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా ప్రాధాన్యం ఇస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో జిల్లాలో మహిళలకు రూ. 120.03 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. 68,373 మంది లబ్ధిదారులకు రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేసి రూ. 6.55 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో మంజూరైన 4,586 ఇందిరమ్మ ఇళ్లలో 1,098 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.

తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పొలంలోకి దిగకుండానే.. పిచికారీ!

**- డ్రోన్లతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణానికి మందులు.. రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన**




బెల్లంపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే శ్రమ, సమయం, ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఆత్మ ఆధ్వర్యంలో గురుజాల గ్రామ శివారులో వ్యవసాయ శాఖ అధికారులు డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. డ్రోన్ ద్వారా పంటలకు పురుగుమందులు, ఎరువులు, కలుపు మందులు, సూక్ష్మపోషకాలు పిచికారీ చేసే విధానాన్ని రైతులకు చూపించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. డ్రోన్ సాంకేతికతతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలోని పంటలకు పిచికారీ చేయవచ్చన్నారు. రైతులు పొలంలోకి దిగకుండా గట్టుపైనే ఉండి పిచికారీ చేసుకునే అవకాశం ఉండటంతో శ్రమ తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని తెలిపారు. డ్రోన్ల వినియోగంతో మందుల వినియోగాన్ని సుమారు 20 నుంచి 30 శాతం వరకు తగ్గించుకునే అవకాశం ఉందన్నారు.

**రసాయనాల ముప్పు దూరం**

సంప్రదాయ పద్ధతిలో పిచికారీ చేసేటప్పుడు రైతులు నేరుగా రసాయనాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, డ్రోన్ల వినియోగంతో ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. దీంతో రైతుల భద్రతతో పాటు మందులను పంటకు సమర్థవంతంగా అందించే అవకాశం ఉంటుందన్నారు.

**ఆకులపై నేరుగా పోషకాలు**

వర్షాభావం లేదా నేల పరిస్థితుల కారణంగా నేల ద్వారా ఎరువులు మొక్కలకు సరిగా అందని సందర్భాల్లో డ్రోన్ ద్వారా ఆకులపై నేరుగా ఎరువులు, సూక్ష్మపోషకాలను పిచికారీ చేయవచ్చని ప్రేమ్‌కుమార్ వివరించారు. దీంతో మొక్కలకు అవసరమైన పోషకాలు త్వరగా అందడంతో పెరుగుదల మెరుగుపడుతుందని తెలిపారు.

**చీడపీడల నియంత్రణకు తోడ్పాటు**

పురుగుమందులను డ్రోన్ ద్వారా సమర్థవంతంగా పిచికారీ చేయడం వల్ల పంటపై మందుల పంపిణీ మెరుగుపడి చీడపీడలు, తెగుళ్లను సకాలంలో నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. తద్వారా పంట నాణ్యత, దిగుబడులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను రైతులు అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో గురుజాల ఏఈఓ గౌసియా, బెల్లంపల్లి ఏఈఓ సీహెచ్. తిరుపతి, రైతులు పాల్గొన్నారు.